RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 62 పేజీలు: 08 ఆదివారం 17 ఆగస్టు 2025



# కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులే కారణం అని అన్నారు. ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అంతేకానీ ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర?త్వం ఉండదు. నేను ఎవరినీ శత్రువుగా చూడను. నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. '2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014లో ఎంపీగా, 2023 సీఎంగా తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారు'అని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాక్యలు చేశారు.



# కుక్కలను పెళ్లి చేసుకోండి

## రామ్ గోపాల్ వర్మ వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ కుక్కలు మీకు కుటుంబ సభ్యులతో సమానం అయితే, మీ ఇంట్లోని పెంపుడు కుక్కలనే ఎందుకు పెళ్లి చేసుకోకూడదు అంటూ వర్మ సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, "పేదలందరినీ మీ ఇళ్లలోకి తెచ్చుకుని, వీధులను పూర్తిగా కుక్కలకే వదిలేయొచ్చు కదా" అని ఆయన తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. పాలకుల మౌనం కన్నా వీధికుక్కల అరుపులే మేలని, అందుకే పాలకుల స్థానంలో వాటినే కూర్చోబెట్టాలని వ్యాఖ్యానించారు.వర్మ తన వ్యంగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తూ, "మీ పిల్లలను వీధికుక్కల గుంపుతో ఆడుకోవడానికి పంపించి, ప్రకృతితో బంధం పెంచుకోమని చెప్పగలరా అని నిలదీశారు. కుక్కలకు కూడా పిల్లలతో సమాన హక్కులు ఉన్నాయని భావిస్తే, వీధికుక్కల కోసం పాఠశాలలు, పిల్లల కోసం కొట్టాలు నిర్మించాలని అన్నారు. అనారోగ్యం వస్తే ఆసుపత్రికి బదులు వెటర్నరీ డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని శునక ప్రియులకు ఆయన సలహా ఇచ్చారు. "కుక్కలను దేవుళ్ల కంటే ఎక్కువగా పూజిస్తున్నారు కాబట్టి, దేవాలయాల్లోని విగ్రహాలను తొలగించి, వాటి స్థానంలో వీధికుక్కలను పెట్టి మోక్షం కోసం ప్రార్థించండి," అని వర్మ వ్యాఖ్యానించారు.ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# ఫ్రీ బస్సు టికెట్ పోస్టు చేయండి



ప్రజా గొంతుక డెస్క్ ఫ్రీ బస్సుల్లో ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణించినా.. జీరో ఫేర్ తో కండెక్టర్లు ఇచ్చే టికెట్లు తీసుకుని.. వాటితో తమ సెల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకోవాలని నారా లోకేష్ సూచించారు. వీటిని సోషల్ మీడియాలో ఫ్రీ బస్సు టికెట్ అని హ్యాష్ ట్యాగ్ చేయాలని ఆయన సూచించారు. ఉచిత బస్సు టికెట్ .. మహిళల స్వేచ్ఛ, గౌరవానికి చిహ్నమని పేర్కొన్నారు. జీరో ఫేర్ టికెట్లతో సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని పిలుపునిచ్చారు.

# బనకచర్ల కోసమే కాళేశ్వరం లేదంటున్న రేవంత్



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం నిర్మించబోయే బనకచర్ల ప్రాజెక్ట్ కోసమే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ లేదంటున్నడని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.నిన్న రేవంత్ మాట్లాడిన తీరు చంద్రబాబు ప్రసంగానికి కొనసాగింపే అన్నారు. గోదావరిలో నీళ్లు లేవని చెప్పకుండా కాళేశ్వరం లేదని చెప్పడం అంటే కేవలం బనకచర్లకు మద్దతు ప్రకటించడమే అన్నారు. కాళేశ్వరం నుంచి 240 టీఎంసీలకు పైగా నీళ్లను వాడుతున్నామని చెప్పాల్సింది. ఇది చెప్పలేదంటే బనకచర్లకు అనుమతిస్తున్నట్లే అని స్పష్టమవుతుందన్నారు. బనకచర్ల కట్టి తీరుతామన్న చంద్రబాబుకు అనుకూలంగానే కాళేశ్వరంలో మాకు నీళ్లు అవసరం లేదు అన్నట్లు ఉందన్నారు

# యూరియా బాధలు పట్టని సర్కార్



ప్రజా గొంతుక డెస్క్ యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీష్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీష్ రావు విమర్శించారు.

# నక్సలైటు లు ఏ దేశానికి భక్తులు



ప్రజా గొంతుక డెస్క్ నక్సలైటు లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని క్వశ్చన్ చేశారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.

# చేతి సంచుల్లో రేషన్ బియ్యం




ప్రజా గొంతుక డెస్క్ ఇకపై సెప్టెంబర్ నుంచి రేషన్ బియ్యం పంపిణీని ప్రత్యేకంగా రూపొందించిన సంచుల ద్వారా లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక బ్యా గును రూపొందించారు. తెల్లటి రంగులో ఉన్న సంచి మీద అగ్రభాగాన ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖచిత్రాలు ఉన్నాయి. మధ్యలో ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను ముద్రించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 17 ఆగస్టు 2025



## కడెం ప్రాజెక్టు ఎత్తివేత లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తం

సి ఐ రామ్ నరసింహారెడ్డి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 16 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ తెలంగాణ లో బారీగా కురుస్తున్న వర్షాల వల్ల కడెం ప్రాజెక్టు నుండి 12 గేట్లు ఎత్తి వరద నీటిని గోదావరి నదిలోకి విడుదల చేయడం జరిగింది భారీ వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి గోదావరి నది పరివాహక ప్రాంత మండలాలైన ధర్మపురి మరియు వెల్గటూర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈరోజు ఉదయం నుంచి భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టు నుండి ఉదయం 10 .గంటలకు 12 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలినారు. ఈ సందర్భంగా స్థానిక ధర్మపురి ఎస్సైలు ఉదయ్ కుమార్, రవికుమార్ తో కలిసి ధర్మపురి గోదావరి నదిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎట్టి పరిస్థితుల్లో గోదావరి నదిలోకి స్నానము చేయడానికి గాని, పశువులను మేపడానికి గాని, చేపలు పట్టడానికి గాని వెళ్లకూడదని హెచ్చరించడం జరుగుతుంది.




## సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని విజవంతం చేయాలి

మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్.కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో 18/8/2025 సోమవారం ఉదయం 10 గంటలకు"""" శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ,జయంతిని పురస్కరించుకొని కులకచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాముల గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ ప్రక్కన "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" విగ్రహం దగ్గర ఈ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని అన్నారు.కనుక మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు,వివిధ పార్టీల ముఖ్య నాయకులు,కుల సంఘాలు, యువజన సంఘాలు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జోగు వెంకటయ్య గౌడ్,సంఘం కార్యదర్శి చెవిటి వెంకటేష్,కులకచర్ల యూత్ విభాగం అధ్యక్షులు కాంగారి బాలు గౌడ్,కులకచర్ల మండల యువజన సంఘాల అధ్యక్షులు,పత్రికా సోదరుడు ఆంధ్రజ్యోతి కుమార్ ఉన్నారు.



## కృష్ణాష్టమి వేడుకలు అంగన్వాడ్ కేంద్రాలో

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 16 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాల లో. శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు వేసిన బాలకృష్ణుడు, గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు వేసిన వేషధారణలు అలరించాయి. అలాగే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ హరిత మాట్లాడుతూ కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుని బాల్యం లో చేసిన అల్లరి చిలిపి చేష్టలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడ్ ఆయా పిల్లలు వారి తలిదండ్రులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకొని ఆర్థిక సహాయం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్ కృషితో మంజూరైన 43,26,500రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కా నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. మధిర, అలినాగారం అంబరపేట, చిలుకూరు దెందుకూరు, దిడుగుపాడు ఖమ్మంపాడు, మడుపల్లి మహాదేవపురం, మల్లవరం మాటూరుపేట, మాటూరు నాగవరప్పాడు, రాయపట్నం రొంపిమల, సిరిపురం తొర్లపాడు, వంగవీడు, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 43,26,500 రు.ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డిలిసేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారి నరసింహారావు, నాగబోయిన రామారావు, సామినేని రామనాథం, కోటా డేవిడ్, మైలవరపు చక్రి,మోదుగు బాబు,గద్దల విజయ్, హనుమంతరావు, గొల్లమందల శీను, ఎకిటాల కృష్ణారావు, కరివేద రాంబాబు, నకరికంటి గోవింద్, ఓబుల్ లక్ష్మారెడ్డి, మైలవరపు లక్ష్మీ స్వాతి, కోమాకుల రమ, బాహటం వనజ, గద్దల రూతమ్మ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## అమరుల త్యాగ ఫలితమేతెలంగాణ రాష్ట్రం

తెలంగాణ సమరయోధులుగా గుర్తించండి భువనగిరి ఆగస్టు 16 ప్రజా గొంతుక ప్రతినిధి 1200 మంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్ అన్నారుఅమరుల సాక్షిగా ఉద్యమ సమయంలో పోలీసుల బూట్ల చప్పుళ్లతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించి నందుకు అనేకమంది ఉద్యమకారులను సమైక్య పాలకులు జైల్లో నిర్బంధించి కోర్టుల చుట్టూ తిప్పి సంతోషించారేమో కానీ తెలంగాణ ప్రజలు ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని మరచిపోవద్దని ఆయన అన్నారు తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారుకానీ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని రావలసిన గుర్తింపు రాలేదని గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని ఆప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడంతో ఉద్యమకారులు ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గల ఇంటి స్థలం 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించి జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో వెంటనే ప్రక్రియ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు



## కొడకంచి బాలమణి గారి దశదినకర్మ

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు16 :మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లిగారైన కొడకంచి బాలమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. కావున 17-8-2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 1:30 గంటలకు దశదినకర్మ (పెద్దకర్మ) శివంపేటలోని జే కే ఫంక్షన్ హాల్ యందు జరుపబడును. కొడుకులు: కోడళ్ళు=కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి, కొడకంచి రవీందర్ గౌడ్ మాధవి, కొడకంచి నరసింహ గౌడ్ లత శ్రీ, కూతుళ్లు=అల్లుళ్లు బుర్ర విజయలక్ష్మి వెంకటేష్ గౌడ్, దొంతి సంతోషిణి లక్ష్మణ్ గౌడ్, మనమండ్లు=మనుమరాలు. కొడకంచి బాలమణి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు.






## పెద్ద చెరువులోకి నీరు రావడానికి జెసిబి తో మరమ్మత్తులు.

చేస్తున్న తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, పీఎంజి యువసేన సభ్యులు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 16:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో భారీ వర్షాల వల్ల పెద్ద చెరువుకు వచ్చే కొత్త కుంట నుంచి కట్టు కాలువలు ఉన్నాయి. అవి కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి కాబట్టి మరి నీళ్లపెద్ద చెరువుకు రావడానికి తక్షణమే స్పందించి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ పెద్ద చెరువుకు ఈ కట్టు కాలువలు మరమ్మతులు చేయించారు. కావున పెద్ద ఎత్తున నీరు భారీ ఎత్తున రావడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మా వెంకటేష్ వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, పీఎంజి యువసేన సభ్యులు దొడ్లే అశోక్ ఎర్రబోయిన బలరాం, ముద్దగాళ్ల రాజు, వెంకటేష్, సాయి, గొండ స్వామి నాగరాజు, శ్రీకాంత్,సాయి, రేవంత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కిఘననివాళులు

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు16// స్వర్గీయ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ రాజ మణి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గ శాసన సభ్యుడు గా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి ఆయనచేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ రమణ రావు,గోడ రాజేందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,పట్టణ అధ్యక్షుడుచంద్రయ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధ్యక్షులు సిరం దాసు వెంకటేశ్వర్లు పాల్గొన్న

ప్రజా గొంతుక ఆగస్టు 15 డివిజన్ రిపోర్టర్ దేవరకొండ జిల్లా నల్గొండ భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని నేడు దేవరకొండ పట్టణంలోని శ్రీ హనుమాన్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ ప్రెసిడెంట్ యూనియన్ సభ్యులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆవిష్కరించినారు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులను, ఉద్యమకారుల పోరాటాలను స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత. యువత దేశ భవిష్యత్తు వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.. కమిటీ సభ్యులు, ఉప్పల సత్తయ్య, పూన పర్వతాలు, పులిజాల వెంకటయ్య ,పాతిలావత్ వెంకట్ రాములు, పులకరం శీను, బెల్లీ సైదులు, తోటి పెల్లి రాంబాబు ,అంకూరి అశోకు, అందుకుల నరసింహ ,నేతాల అనిల్, ధర్మ ,దేవ ,ఆఫీసు యాదగిరి, ఆఫీసు వెంకటేషు, ఆఫీసు మల్లేష్ ,ఏలే వెంకటేశ్వర్లు, అంకురి అనిల్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు వరి పంట దిగుబడుల పై అవగాహన కార్యక్రమం.

మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో, శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 16 : మెదక్ జిల్లా. కృషి విజ్ఞాన కేంద్రం మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేటలోని రైతు వేదికలో జీవామృతం,పంచగవ్య,స్టికీ ట్రాప్స్ మరియు వరి పంటలో ప్రధానమైన వ్యాధులు,వాటి లక్షణాలు మరియు వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు.పంచగవ్య మరియు జీవామృతం వలన కలిగే లాభాల ద్వారా సేంద్రీయ వ్యవసాయ విధానం పెంపొందించి భూసారాన్ని పెంచుతుంది.సూక్ష్మ జీవుల కార్యాచరణను పెంచి రసాయన ఎరువుల యొక్క వాడకాన్ని తగ్గిస్తుంది.పంట దిగుబడిని రెట్టింపు చేస్తూ పెట్టుబడిని తగ్గిస్తుంది.స్టికీ ట్రాప్స్ (అంటుకునే ఉచ్చులు)పురుగుని ఆకర్షించి వాటిని అందులోని జిగురుకి అంటుకొని చనిపోయేలా చేస్తాయి.ఈ ఉచ్చులు వాడటం వలన పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. అని గ్రామ రైతులకు మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు వి.అశ్విని, కె.ఐశ్వర్య, సి. అనూష,టి.ఐశ్వర్య,ఎం. అపర్ణ,ఇ.శ్రావణిలు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ లావణ్య, మరియు రైతులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.







## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ కే శ్వేత

ప్రజాగొంతుక 16ఆగస్టు ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి భీమారం మండలంలోని శనివారం రోజున నర్సింగాపూర్ రోడ్డు రొడ్డం వద్ద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై నీటి ప్రవాహం ఎత్తిపోయడంతో వాహనాల రాకపోకలపై అంతరాయం ఏర్పడింది,అ సంఘటన స్థలానికి చేరుకున్న మండల స్థానిక ఎస్సై కే శ్వేత మరియు సిబ్బంది గ్రామపంచాయతీ ట్రాక్టర్లు రోడ్డుకు అడ్డగా నిలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పాత ఇండ్లలో ఉంటే జాగ్రత్తగా ఉండాలి. విద్యుత్ స్తంభాల ను పట్టుకోకూడదు. కరెంటు షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలతో చెలగాటం ఆడకూడదు. ఉధృత ప్రవాహం ఉన్న చోట్లకు . వాగులు, వంకల వద్దకు చేపల వేటకు జాలర్లు పశువులను కాయడానికి నదులు, వాగులు, చెరువుల దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి. అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదు, సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలి. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండ ప్రాణాలు రక్షించుకోవాలని అన్నారు, మీ గ్రామాలలో వరద నీటి సమస్య ఉంటే ఆశ వర్కర్ కు , గ్రామ కార్యదర్శికి,సంబంధిత అధికారులకు చెప్పగలరు. సూచించారు



## అలుగు పారుతున్న రాయా రావు చెరువు..

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు16// నర్సాపూర్ మండలం లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ,తోడుగా శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నర్సాపూర్ పట్టణంలోని రాయా రావు చెరువు అలుగు పారుతుంది.చెరువు అలుగు పారడంతో స్థానికులు, మత్స్యకారులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వర్షం సరిగా పడకపోవడంతో రైతులు పంటలు వేసుకోలేకపోయారన్నారు.ఈసారి చెరువు నిండి అలుగు పారుతునందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన యువకులు, పెద్దలు చెరువును చూడడానికి వస్తుండడంతో వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు.



## ఎమ్మార్పీఎస్ సభకు బయలుదేరిన నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు,వృద్ధులు,వితంతుల పెన్షన్ పెంచాలని,కొత్త పెన్షన్ ఇవ్వాలి.మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు,కొమ్ము శ్రీనివాస్,కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్ మాదిగ.కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం నుండి పరిగి పట్టణంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ సభకు కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు,కొమ్ము శ్రీనివాస్,కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్ మాదిగ అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బయలుదేరినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వికలాంగులు, వృద్ధులు,వితంతుల పెన్షన్ పెంచాలని,కొత్త పెన్షన్ పెంపు కార్యక్రమానికి కులకచర్ల మండలం నుండి పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుల్లకాడి మొగులయ్య,సలహాదారులు దగ్గుల సురేష్,దొమ్మ వెంకటయ్య, నాగని మొగులయ్య,జట్టిగళ్ల నరసయ్య,సాలేటి నరసింహులు, నాగని వెంకటయ్య,దండు ఎల్లయ్య,అనంతయ్య,దొమ్మ గణేష్,మహిళలు,తదితరులు ఉన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు16 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గర్భగుడికి, మరియు పల్లకి సేవకు పూలాలంకరణకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవన గారి శ్రీనివాస్ తన సొంత డబ్బులతో ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో వంజరి రాహుల్, మోహన్ రెడ్డి, వంజరి హరి గోపాల్ ,చెన్నగారి మల్లేష్,గ్రామ ప్రజలు, భక్తులు, పెద్ద సంఖ్యల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రధాన పూజారి గోపాలకృష్ణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామం అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది.

## కెవిఎం పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పాఠశాల ప్రిన్సిపాల్ సాయి కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కరణం వెంకట్రావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సాయికుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినారు.చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో పాఠశాల ప్రధాన చౌరస్తా నుంచి చిన్న గేట్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అందరినీ అలరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ని కృష్ణుడు,గోపికల వేషాధరణలో విద్యార్థులు ఉట్టి కొడుతూ నృత్యాలు చేయడము అభినందనీయమని అన్నారు.లోక కల్యాణం కోసం భువిపై అవతరించిన శ్రీమన్నారాయణుడు,సమస్త విశ్వాన్ని తన చిన్ని నోరులో చూపించిన చిన్నికృష్ణుడని అన్నారు.అదేవిధంగా పాండవుల పక్షాన నిలిచి దుష్టశిక్షణ శిష్ట సంరక్షణ గావించిన ధర్మ సంస్థాపరాయణుడని కొనియాడారు.భగవద్గీతతో జగత్తుకు జ్ఞానాన్ని అందించిన గొప్ప గీతాకారుడు శ్రీకృష్ణ పరమాత్ముడని తెలిపారు.శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని,ఆయన ప్రబోధించిన గీతా సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,పాఠశాల విద్యార్థులు,తదితరులు ఉన్నారు.



## టి.జే.యం.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కి రావాలని జర్నలిస్టులకు ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్ యు జె ఐ)యూనియన్ అనుబంధం ఆధ్వర్యములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కి రావాలని జర్నలిస్టులకు ఆహ్వానం.భద్రాచలం ఆగష్టు 23 శనివారం గిరిజన అభ్యుదయ భవన్ చర్ల రోడ్ నందు మహాసభ కి జర్నలిస్టులు అందరూ ఉదయం 9.00 గంటలకి చేరుకోవలెను.ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న ముఖ్య అతిథులుగా,యూనియన్ వ్యవస్థాపకులు%ు%రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్,రాష్ట్ర సెక్రటరీ జెనరల్ ఎస్ సురేష్ యాదవ్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్ పి) రోహిత్ రాజు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,,భద్రాచలం ఎస్ హెచ్ ఓ(సి ఐ)నాగ రాజు,గోరెంట్ల జానకి రామయ్య స్టేట్ లీగల్ అడ్వైజర్.,ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు భద్రాచలం డివిజన్ కమిటీ.,సోమపాక రాజ బాబు అసోసియేట్ ప్రెసిడెంట్ భద్రాచలం.ఈ జిల్లా మహాసభ కి మన యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ %ు%జిల్లా కమిటీ సభ్యులు అందరూ%ు%భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న యూనియన్ సభ్యులు అన్ని నియోజకవర్గాల నుండి,మండలాల నుండి వస్తున్నారు కావున ఈ మహా సభను మనం జయప్రదం చేసుకుందాం.ఈ మహా సభలో జర్నలిస్టులకు ఒక అవగాహన సదస్సు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది.మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు ఈ సదస్సులో ముఖ్య అతిథులు గా హాజరవుతున్న జిల్లా ఎస్ పి రోహిత్ రాజు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతులు మీదుగా జర్నలిస్టులకు యూనియన్ గుర్తింపు సర్టిఫికెట్ లు అందజేయడం జరుగును,ముఖ్య అతిథులు కి పూల దండలతో,శాలువాలతో సత్కారం కార్యక్రమం ఉంటుంది.ఎవరైనా అతిథులకు సత్కారం చేయదలచిన వారు ముందుగా మీ పేర్లు తెలియజేసి మీరు కూడా సత్కరించవచ్చు.సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు కమిటీలో చేర్పులు మార్పులు,నూతన సభ్యత్వాలు ప్రక్రియ, యూనియన్ లో ఉన్న సభ్యులు పలు అంశాలు మీద హాజరైన పెద్దలు మాట్లాడతారు.మన యూనియన్ తరుపున గుర్తింపు సర్టిఫికెట్ లు,సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి యూనియన్ ఐ డి కార్డులు,హెల్త్ కార్డులు,ప్రమాద భీమా పథకం,అక్రిటిడేషన్ కార్డు లు,జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజులో 50 పరసెంట్ రాయితీ,ఇండ్ల స్థలాలు,జర్నలిస్టులపై నమోదు అవుతున్న అక్రమ కేసులు,స్టేట్ లీగల్ అడ్వైజర్ సలహాలు సూచనలు ,యూనియన్ నీ బలోపేతం చేయడం పలు అంశాలు పై వివరంగా మన సభ్యులకు వివరించడం జరుగుతుంది.కావున జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు హాజరై ఈ మహా సభను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి.జే.యం.యు అధ్యక్షులు కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 17 ఆగస్టు 2025

## ఘనంగా జన్మాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు16// హత్నూర మండల పరిధిలోని మధుర దత్తా చల క్షేత్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా స్వామి వారికి రకరకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.కాగా దేవి జన్మదినం సందర్భంగా క్షేత్రాధిపతి సభాపతి శర్మ ఆధ్వర్యంలో వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు,స్థానికులు,భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వలిగొండ ఆగస్టు 16 ప్రజా గొంతుక ప్రతినిది ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం వలిగొండ మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వలేని గత ప్రభుత్వమని ఆయన దుయ్యబట్టారు కానీ పేద ప్రజలు కడుపునిండా తినాలనే ఉద్దేశంతో సన్న బియ్యం ఇచ్చిన ఘనత మాకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి డిసిఎస్ఓ రోజా తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ నాయకులు నూతి రమేష్ చిట్టేడి జనార్దన్ రెడ్డి పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య. బోళ్ల శ్రీనివాస్.పబ్బు ఉపేందర్ బోస్. యుగంధర్ రెడ్డి కొందూరు భాస్కర్ కాసుల వెంకన్న బత్తినిలింగయ్య బత్తిని నగేష్ బెలిదే నగేష్ తదితరులు పాల్గొన్నారు



## డాక్టర్" రామ్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు16// హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘానికి డాక్టర్,, ఆందోలు రాము తమ నాన్న కీర్తి శేషులు అందో లు శంకరయ్య జ్ఞాపకార్థం సొంత డబ్బులతో బోరు బావి వేయించారు.బోరు బావి వేయించినందుకు సంఘం సభ్యులు డాక్టర్,, ఆందోలు రాము కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు మికుటుంబ సబ్బులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. అనంతరం డాక్టర్ రాము ను సంఘం సభ్యులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, ఆందోలు ఆంజనేయులు, ఆందోలు యాదగిరి, ఆందోలు గంగయ్య, సత్తయ్య, ఆందోలు చంద్రయ, బడం పేట వీరేష్ కోటంల సురేష్, ఆందోలు సాయి లు, ఆందోలు రాములు , ఆందోలు రామక్రిష్ణ, ఆందోలు ఆశయ్య, ఆందోలు నాగేష్, ఆందోలు శరత్ చంద్ర, జక్కపల్లి సాయి,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు




## పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మధిర టౌన్ సిఐ రమేష్ ఆదేశాల మేరకు పోలీసు వారి ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.దీనిలోని భాగంగా ఆర్ వి కాంప్లెక్స్ వద్ద కానిస్టేబుల్ కొండ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంతో ఉండాలని తెలియజేస్తూ కరపత్రాలు అందజేశారు. బ్యాంకుల పేరుతో మోసాలు అనుమానిత లింకు లేదా ఏపీకె ఫైల్ మోసం క్యూఆర్ కోడ్ మోసం, సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ డిపి స్కాం జాబ్ మోసం పెట్టుబడి మోసం కస్టమర్ కేర్ మోసం గిఫ్ట్ ఆన్లైన్ షాపింగ్ ప్రకటన డిజిటల్ అరెస్ట్ ,లోన్ యూపీఐ యాప్ వంటి సోషల్ మీడియా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం.




టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు వేణు. ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశం ఈరోజు ఖమ్మం నగరంలోని న్యూమొక్రసీ పార్టీ ఆఫీస్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు టి వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న నేటికీ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు కనీస వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలమైందన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి ప్రణాళిక అంటూ ప్రభుత్వం దగ్గర ఏదీ లేదని విమర్శించారు. పేరుకే విద్యా కమిషన్ వేసినా కమిషన్ సూచించిన సిఫారసులను సమస్యలను పరిష్కరించడానికి నిర్దిష్టమైన కాల పరిమితి పెట్టకపోవడం తీవ్రమైన తప్పిదం అన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ సకాలంలో అందక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకి ఇస్తానన్న మెడికల్ కాలేజ్, జెఎన్టియు కాలేజ్, యూనివర్సిటీని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. %ఞణాఖ% ఉజ్వలమైన పోరాట చరిత్ర ఉన్న సంఘం అని విద్యార్థులంతా విద్యారంగ సమస్యలను పరిష్కరించడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. చదువులకు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక స్పృహ సమిష్టి ఆలోచన విధానాన్ని అరవర్చుకోవాలని కోరారు. అప్పుడు మాత్రమే విద్యార్థులు తమకు ఎదురవుతున్న సమస్యల్ని అధిగమించి జీవితంలో ఉన్నత స్థాయిని అందుకోగలరని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం పిడిఎస్యు విద్యార్థులందరినీ కలుపుకొని పోరాటం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాలకవర్గ పార్టీల విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్. గాంధీ శ్రీకాంత్ వెంకటేష్ అజయ్ రాము హారిక రోజా మీనాక్షి సింధు సాయి కిరణ్ పాల్గొన్నారు..

## పార్కింగ్ స్టాండ్ గా మరిన మధిర రైల్వే స్టేషన్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర రైల్వే స్టేషన్ పరిధిలో బైక్ పార్కింగ్ స్టాండ్ ఉన్నా కూడా రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ ప్రాంతంలో దర్జాగా బైక్ పార్కింగ్ నిర్వహిస్తున్న వాహనదారులు.రైల్వే స్టేషన్ ను బైక్ పార్కింగ్ గా



వినియోగించుతున్నప్పటికీ రైల్వే అధికారులు ఏ మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని రైల్వే ఉన్న అధికారులు గమనించి వాహనదారులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

## శ్రీనిధి పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర స్థానిక శ్రీనిధి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో ఆకట్టుకొని అందరినీ అలరించారు. అలాగే విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టినీ కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఆ ప్రాంగణాన్ని సందడి చేశారు. కృష్ణ లీలలను గుర్తు చేసే నృత్యాలు పాటలు కూడా పిల్లలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి అంజన్న బాబు మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి-సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసి వాటి గొప్పతనాన్ని అర్థం చేసుకోవడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. పండుగల ద్వారా పిల్లల్లో ఆనందం ఐక్యత సృజనాత్మకత పెరుగుతాయి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భారీ వర్షంలో రామారెడ్డి మండలం లో ఎమ్మెల్యే పర్యటన:



ప్రజాగొంతుక./రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా.ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు.మండలంలోని కన్నాపూర్, కన్నాపూర్ తండా, పోసానిపేట్ గ్రామలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు నేరుగా లబ్దిదారులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఎంటువంటి సమస్య అయినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు.అనంతరం ఏకదటిగా కురుస్తున్న వర్షానికి కన్నాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జి పై నుండి రాకపోకలు నిలిచిపోతే ఎమ్మెల్యే . గ్రామస్థులతో కలిసి బ్రిడ్జి ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ఆర్థికంతో ముడి పెట్టవద్దు.డి.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడుబాకీ చంద్రభాను.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:16:: సిద్దిపేట న్యూస్: ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క సరైన సమస్యలను పరిష్కారం చేయకుండా తత్సారం చేస్తున్నందున శనివారం నాడు సిద్దిపేటలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను మరియు ఉపాధ్యాయులు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్ర బాను మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యోగాలకు రావలసిన పి.ఆర్.సి ని మరియు డి.ఏ లను పెండింగ్ బకాయిలను అన్నింటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రతి అంశాన్ని ఆర్థికముతో ముడిపెట్టి, వారికి రావలసినటువంటి న్యాయమైన డిమాండ్లను కాలయాపన చేస్తూ, తీవ్ర నిరాశకు గురి చేస్తున్నందున ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను సహృదయంతో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క పాత్ర చాలా కీలకమైనందున వారి యొక్క సమస్యలను తత్సారం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిష్కారం చేయలేని ఎడలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లయ్య, ఏ మనీష్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె శ్రీనివాస్, డిటిహెచ్ సీనియర్ నాయకులు జి సత్తయ్య, సిహెచ్ నరసింహులు, కే ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం సేవాదళ్ అధ్యక్షునిగా... చింపంగి మల్లేష్

రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రం ( ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన చెంపంగి మల్లేష్ ని మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. రాష్ట్ర అధ్యక్షులు విద్యల జితేందర్ ఆధ్వర్యంలో... మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు దెప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క నియామక పత్రం అందజేయడం జరిగింది మల్లేష్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. నియమించిన సందర్భంగా.. మహేశ్వరం మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నా యొక్క బాధ్యతని నిర్వహిస్తానని తెలియజేశారు అతి త్వరలోనే.. గ్రామాల వారిగా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని తెలియజేశారు నన్ను నమ్మి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి,డిబిఆర్ కి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

ఆదివారం 17 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఈనెల 19న కామారెడ్డి లో జరిగే ఏచూరి సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరు

జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ ఈనెల 19 మంగళవారం రోజున సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నదని దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు హాజరవుతున్నారని కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు పార్టీ శ్రేణులు రైతులు కార్మికులు విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు 6 వెంకట్ రాములు గారు కూడా హాజరవుతున్నారని తెలిపారు సీతారాం ఏచూరి గారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే నాయకుడిగా కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు దేశం కోసం దేశ ప్రజలు రైతాంగం కార్మికుల కోసం అట్లాగే ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలని నిర్మించిన వ్యక్తి అని భారత పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని పార్లమెంటు ఉద్దేశించి ఏచూరి గారు చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు యువతరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు ఆయన లేని లోటు తీర్చలేనిదని హేచురు గారికి నివాళులు అర్పించడం అంటే ఆయన చూయించిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు విద్యార్థి దశలోనే ఢిల్లీలోని చరిత్ర ఆత్మక జేఎన్యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా గెలిచి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన వ్యక్తిగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ గారి ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు కాబట్టి అంతటి మహనీయుని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని 19న జరిగే కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు కార్మికులు యువజనులు అట్లాగే ఏ చోరీ గారి అభిమానులు అందరు కూడా హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్ మోతీరాం నాయక్ కొత్త నరసింహులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




# మెదక్ జిల్లా బిజెపి కార్యదర్శిగా అశోక్ సాదుల.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు16 : మెదక్ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ జిల్లా కార్యదర్శిగా శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు అశోక్ సాదులని నియమించడం జరిగింది. అశోక్ సాదుల కు నియామక పత్రం అందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ సాదుల గతంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేశారని, ఇప్పుడు పార్టీ వారిని గుర్తించి పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని తెలియజేశారు.అనంతరం భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాలో సమస్యలపై తనదైన శైలిలో అధికార పార్టీతో పోరాడి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని అశోక్ సాదుల అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్,చిన్న రమేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి,బుచ్చేష్ యాదవ్,కాజీపేట రాజేందర్, సత్యనారాయణ, నాగరాజు,నారాయణ రెడ్డి,బాల్ రాజ్, అరవింద్,రాములు నాయక్,మహేందర్ గౌడ్, అనిల్,మల్లిక,నర్సారెడ్డి, విట్టల్ నాయక్,బాల మల్లేష్,శ్రీనివాస్ గౌడ్, దాసు,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు

న్యూఢిల్లీలో పురస్కారాన్ని అందజేయనున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా..ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను ఐవిఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం రోజున లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హొటల్ ది అశోక్ లో అందుకోవడం జరుగుతుందని అని తెలియజేశారు.ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# హిందూ బంధువులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు శ్రీరాములు యాదవ్

కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ లో శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అబిడ్స్ లోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని భగవాన్ శ్రీ రాధాకృష్ణ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం ధర్మానికి, నైతికతకు మరియు ప్రజాస్వామ్యానికి నిలువెత్తు ఉదాహరణ అని యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముకేశ్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, భీమ్ రాజ్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, రాజశేఖర్, భువనచందర్, యాతం వెంకటేష్ యాదవ్, నిఖిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర డిజిపి డా.జితేందర్ గారికి మాతృవియోగం నివాళులు అర్పించిన...

–గద్వాల ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, సలహాదారు, గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 16( ప్రజా గొంతుక): నేడు హైదరాబాద్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర డీజిపి డా.జితేందర్ గారి తల్లి కృష్ణ గొయల్(85) అనారోగ్య కారణాల వల్ల తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలిసిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు ఏపీ.జితేందర్ రెడ్డి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,గృహానికి వెళ్లి కృష్ణ గోయల్ గారి పార్థివదేహానికి పులమాల వేసి నివాళులార్పించి, డీజిపి గారికి సానుభూతి తెలిపారు.

# చత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షునిగా దుర్గాప్రసాద్

దెబ్బడగూడ గ్రామంలో.. ద్వారంగుల దుర్గాప్రసాద్ ఏకగ్రీవం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో.. శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం అధ్యక్షునిగా ద్వారంగుల దుర్గాప్రసాద్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా.. ద్వారంగుల రామకృష్ణ, కోశాధికారిగా వరికుప్పల శ్రీకాంత్, నియమితులయ్యారు ఈ మేరకు ప్రతిపాదించగా మాజీ అధ్యక్షుడు ద్వారంగుల రామకృష్ణ, తో పాటు.. గ్రామ సభ్యుల మద్దతు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కుల పెద్దలు చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు








# అచ్చంపేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ఓం చౌరస్తాలో శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ కాషాయధ్వజాన్ని ఆవిష్కరించారు.స్థానిక శిశు మందిర్ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూశ్రీకృష్ణ జన్మాష్టమి రోజునే విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించిందని,ప్రస్తుతం 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని "షష్ట్యాబ్ది ఉత్సవాలు" జరుపుకుంటోందని,సమాజ శ్రేయస్సు, విశ్వకళ్యాణం లక్ష్యంగా తీసుకుని సనాతన హిందూ ధర్మ ప్రచారంలో నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి హిందువు సనాతన ధర్మ పరిరక్షణలో భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ, భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడంలో విశ్వహిందూ పరిషత్ కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ అధ్యక్షులు వేణుగోపాల్, ప్ర. కార్యదర్శి శివాచారి, బాలాజీ, గోపాల్, ప్రమోద్ ప్రసాద్, గంగాపురం శ్రీనివాసులు, తేజస్విని, కోట భాస్కర్, విజయకుమార్, ఉదయ్, మల్లికార్జున్, వెంకటేష్ ప్రభువు గురుజి, పాండురంగం, శిశు మందిర్ మాతాజీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ తిమ్మప్ప స్వామి కి భక్తుల పూజలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బళ్ళారి కి చెందిన వరలక్ష్మి శంకర్ రెడ్డి దంపతులు అన్న దానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వాల్మీకి పూజారులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి ని కలిసిన పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 16: మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్,కమ్మరి శివశంకర్ కలిసి రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, శివంపేట మండల అభివృద్ధికై, మరియు పిల్లుట్ల గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేయవలసిందిగా మంత్రిని కోరడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 17 ఆగస్టు 2025

# చిన్నికృష్ణుల వేషధారణలో చిన్నారుల సందడి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులను చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించడం ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపింది. శనివారం పాఠశాలలకు సెలవు కావడంతో



తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రద్ధగా కృష్ణ వేషధారణలో తీర్చిదిద్దారు. పసివాళ్లు మకరందంలా మెరిసిపోతూ పండుగ సందడిని మరింతగా పెంచారు. ఇంటింటా చిన్నారుల కిలకిలరావాలతో ఉత్సాహం వెల్లివిరిసింది. అనేక ప్రాంతాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, కీర్తనలతో పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణతో జన్మాష్టమి వేడుకలు మరింత ప్రత్యేకంగా మారాయి.

# మహేశ్వరం సేవాదళ్ అధ్యక్షునిగా... చెంపంగి మల్లేష్

రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రం ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన చెంపంగి మల్లేష్ ని మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. రాష్ట్ర అధ్యక్షులు విద్యల జితేందర్ ఆధ్వర్యంలో... మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు దెప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క నియామక పత్రం అందజేయడం



జరిగింది మల్లేష్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. నియమించిన సందర్భంగా.. మహేశ్వరం మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నా యొక్క బాధ్యతని నిర్వహిస్తానని తెలియజేశారు అతి త్వరలోనే.. గ్రామాల వారిగా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని తెలియజేశారు నన్ను నమ్మి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి,డిబిఆర్ కి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# “రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపికైన అఖిల్ “

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎస్ జి ఎఫ్ ఐ తరఫున సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 15 బాలుర వాలీబాల్ జిల్లా జట్టు కు మధిర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - మర్లపాడు కు చెందిన వేల్పుల అఖిల్ ఎంపికై హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో ఈనెల 18,19 వాలీబాల్ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఆడనున్నాడని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. భీమరాజు మరియు ఉపాధ్యాయ సిబ్బంది అఖిల్ ను మరియు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రాయల రవిని ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా జట్ల ఎంపికను డి వై ఎస్ ఓ సునీల్ సీనియర్ వ్యాయామ



ఉపాధ్యాయులు చిన్ని ఇతరులు పరిశీలించారు.జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి 109 వ జయంతి.

హాజరై ఘన నివాళులర్పించిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 16: మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గంలో కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,చిలుముల శేషసాయి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, విట్టల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వారు చేసిన సేవలు మరువలేనియి పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆ మహనీయుని సేవలు మరువలేనివి వారి యొక్క హయాములో గ్రామ గ్రామాన మూల మూలన ఆయన యొక్క సేవలు నిరుపేదలకు అందించిన గొప్ప మహనీయుడు విట్టల్ రెడ్డి ఆ మహనీయుని సేవలు గుర్తుచేస్తూ ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తామని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్, హబీబ్ ఖాన్, చిరంజీవులు, దొబ్బల రాజు,కుమ్మరి నాగరాజు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి: ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

గండీడ్ ఆగస్టు 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శ్రావణమాసం నాలుగవ శనివారం నిర్వహించే గట్టు చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన కమిటీ సభ్యులు వెన్న ఈశ్వరప్ప ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తితో మెలగాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత



సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని అన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి,ఆశన్న,విజయ్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షులు మల్కయ్య,భద్రేశ్వర్, కిషన్ సెల్ అధ్యక్షులు సంటెం వెంకటయ్య,కురుమయ్య, శ్రీనివాస్ గౌడ్,నరేందర్, కృష్ణయ్య,రఘు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు ను అభివృద్ధి చేసింది మేమే

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు మాజీ శాసన సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం కంకణాల గూడెంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశంల్ మాట్లాడుతూ గతంలో రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి ఉప ఎన్నిక తెచ్చింది18 వేల కోట్ల కాంట్రాక్టుల



కోసమేనని ఎంపీగా,ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసి తన సొంత నిధులతో ఒక్క శంకుస్థాపన చేయలేదని 20 నెలల్లో మునుగోడులో ఒక్క శంకుస్థాపన కూడా చేయలేదని కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేమే అని అన్నారు.ప్రభుత్వం సహకరిస్తలేదని రాజగోపాల్ రెడ్డి అంటున్నాడుమీ అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఒక్కసారైనా నియోజకవర్గం తీసుకొచ్చావా అని ప్రశించారు.మునుగోడు కు రాజగోపాల్ రెడ్డి నేనే మంత్రి, నేనే రాజు అని అనుకుంటున్నాడు. మంత్రులను ఎంపీలను ఎవరిని కూడా రానివ్వకుండా చేస్తున్నాడు.మంత్రి పదవి పై ఉన్న ధ్యాస నియోజకవర్గం లో అభివృద్ధిపై లేదు.గతంలో నేను ఎమ్మెల్యేగా పనిచేసి వెనకబడిన మునుగోడు ప్రాంతం అభివృద్ధి కోసం అధిష్టానం నుండి నిధులు తీసుకొచ్చాను.ఎల్బీనగర్ నుండి పోటీ చేస్తే మంత్రి పదవి వస్తది అని అంటున్నాడు. మునుగోడుపై ప్రేమ ఉంటే మంత్రి పదవి ఎందుకుమంత్రి పదవి స్టేజిలపై మాట్లాడితే రాదు మీ నాయకుడు అధిష్టానంతో చర్చిస్తే వస్తదని ఎద్దేవా చేశారు.రాజగోపాల్ రెడ్డి వళ్ళ మునుగోడు నాశనం అవుతుంది తప్ప అభివృద్ధిలో దూసుకుపోవడం లేదని అన్నారు.నువ్వు రాజీనామా చేస్తావో ఇంకేం చేస్తావో కానీ మునుగోడు అభివృద్ధి మీద దృష్టిపెట్టు,సుశీలమ్మ ఫౌండేషన్ కి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి.గతంలో పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టుల కోసమే మళ్లీ రాజీనామా డ్రామా మొదలుపెట్టాడని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చందనా స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ స్థానిక చందనా పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు గోపిక శ్రీకృష్ణుని వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు.ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వారు రామేశ్వరి గారు చిన్నికృష్ణులతో కలిసి




ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తర్వాత గోపికలు శ్రీకృష్ణులతో కలిసి అధ్యాపక బృందం అందరూ నృత్యాలు చేశారు.బజారే నందగోపాల హరే గోపికమ్మ చాలునులే అని పాటలకు తన్మయత్వంతో నృత్యాలు చేస్తూ పాఠశాల ఆవరణం అంతా బృందావనంలా తలపించారు కృష్ణుడు అంటే చిలిపి పనులలో ముందుంటాడు పిల్లలు అల్లరి చేస్తేనే ఆనందం గోపికలు చల్ల కొండలతో వెన్న బిందెలతో కృష్ణునితో ఆటలాడారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రామేశ్వరి మాట్లాడుతూ ఈతరం పిల్లల్లో సంస్కృతి సంప్రదాయాలు పట్ల అవగాహన లేక ప్ ప్రాచాత్య దేశాల సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్నారు అని భారతదేశము యొక్క సంస్కృతి, చరిత్ర ,పురాణ గాధల పట్ల గౌరవ మర్యాదలు పెంపొందించేలా, నైతిక విలువలు పెంచేలా సమాజం పట్ల అవగాహన పెద్దలపట్ల గౌరవం తోటి వారితో స్నేహంగా మెలగడం వంటి మంచి పనులు చేయడం పాఠశాల స్థాయిలోనే జరగాలని,చందన పాఠశాల ప్రతి సంవత్సరం ప్రతి పండుగను వైభవంగా నిర్వహిస్తామని పండుగల వెనక ప్రాముఖ్యతను విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే. స్వప్న ,పద్మ ,అర్చన, జగదీశ్వరి జి.స్వప్న , కవిత , దీప ,లావణ్య, తేజ, ఉష, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

ప్రజా గొంతుక (పాపన్నపేట, ఆగస్ట్ 16) పాపన్నపేట మండల వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాపన్నపేట,నార్సింగి,పొడ్చ న్ పల్లి గ్రామాలలో విద్యార్థులు.. శ్రీకృష్ణుడు,గోపిక వేషధారణ, ఉట్టి కొట్టే కార్యక్రమం కనువిందు చేసింది.నాగ్సన్ పల్లి మురళీకృష్ణ ఆలయంలో స్వామి కీ ప్రత్యేక పూజలు చేశారు .ఆయా గ్రామాలలో సందడి నెలకొంది.





# పాకాల సరస్సు మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 ఆగస్టు 2025. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండలంలోని పాకాల సరస్సు మత్తడి పోస్తున్న శుభ తరుణంలో, కట్టమైసమ్మ తల్లి మరియు మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ రైతులకు శుభాకాంక్షలను తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం స్ చైర్మన్, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, జెడ్పీ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు , మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతోమృతిచెందిన గేదె

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:16నల్లగొండ పట్టణం లోని గిరక బావి గూడెం సమీపంలో బండారు రమణమ్మ కు చెందిన గేదె మేత కోసం వెళ్లడంతో కిందికి వేలాడిన కరెంటు తీగలు తగిలి గేదె అక్కడికక్కడే చనిపోయింది . 1,20,000 ఖరీదు చేసే గేదె కరెంటు తీగల వల్ల చనిపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి తెలిపారు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తమ గేదే చనిపోయిందని దానికి నష్టపరిహారం విద్యుత్ శాఖ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.



# స్నేహితునికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండలం, ఎల్లయ్యగూడెం గ్రామంలో , మాధవ్ నగర్ కాలనీకి చెందిన పుటిక అఖిల్ తండ్రి మరణం అనంతరం, పదవ తరగతి స్నేహితులు 80 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొర్ర మోహన్, శ్రీనివాస్, కిషోర్ ,భాస్కర్ ,శ్రీపాల్ ,రాజు ,లెనిన్ ,శ్రీను, ప్రశాంత్ ,రాకేష్, సురేష్ ,బిక్షపతి పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ని సన్మానించిన యూత్ కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి /హనుమకొండ ఆగస్ట్ 16 :భారతీయ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే,ఈ వేడుకల్లో భాగంగా వరంగల్ మహనగరం కాశిబుగ్గ తిలక్ రోడ్ ఎల్బీనగర్



లోతుకుంట లో శనివారం మన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జనం స్ఫూర్తి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెండెల శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు,అనంతరం యూత్ అధ్యక్షులు ల్యాదల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, వార్తల సేకరణలో పాటు, వరంగల్ నగరంలో మన్నలు పొందుతున్న మంచికి మారుపేరు శాంత గుణం గల వ్యక్తి పెండెల శ్రీనివాస్, ప్రజల నుండి ఏ సమస్య ఉన్న సాధ్యమైనంత వరకు ప్రజా ప్రతినిధులు గాని, అధికారులతో మాట్లాడి ఆ సమస్యను తీర్చే వరకు వదిలిపెట్టడని పేర్కొన్నారు, పలు డివిజన్ లో సిసి రోడ్ డ్రైనేజీ, వీధిలైట్స్, పారిశుద్ధ చెత్తాచెదారం,భూ కబ్జా భూములపై, పలు అంశాలపై అవగాహన కలిగి వార్త రూపంలో, ప్రజల సమస్యలపై అధికారులకు ప్రజా ప్రతినిధులకు,సమాజ అభివృద్ధిలో వారధిగా విలేకరిగా పాత్ర పోషిస్తున్నారని తెలిపారు, శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ సన్మానంలో వలన మరింత బాధ్యత పెరిగిందని ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులపై వార్త రూపంలో పోరాడుతానని, సన్మానించిన యూత్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి అజయ్ కుమార్, కోశాధికారి బిర్రు రాజు, ఉపాధ్యక్షులు బిర్రు సంపత్,సహాయ కార్యదర్శి ఈసంపల్లి కుమారస్వామి, సహాయ కో కార్యదర్శి ఇమ్మడి రాజు, ఆర్గనైజర్ దౌడు నిఖిల్ కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,విలేకరులను సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సద్దలోనిపల్లి గ్రామం లో నేడు స్వయంభు శ్రీకృష్ణ స్వామి జననం ఉన్నందున..భక్తులు అధిక సంఖ్యలో.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి జననం నేడు రాత్రి 12:00 గం.. 05 నిమిషాలకు జననం ఉంటుంది అన్నారు. అలాగే సుదూర ప్రాంతాల



నుండి వచ్చిన భక్తజనం ఇతరత్రా వారు రాత్రి స్వామివారి జనన కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.



# వీధి కుక్కల అంశంపై రాంగోపాల్ వర్మ సంచలన ట్వీట్.

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్: హైదరాబాద్: ఆగస్టు16 కుక్కలు చనిపోతే కన్నీళ్లు కారుస్తున్నారు గేటెడ్ కమ్యూనిటీల్లో వీధి కుక్కల దాడులు జరగవు పేదల బస్తీల్లోనే దాడులు చేస్తాయి వీధి కుక్కల దాడుల్లో మనుషులు చనిపోతుంటే..! జంతు ప్రేమికులు కుక్కల హక్కులపై మాట్లాడుతున్నారు.. ఓ వీధి కుక్కను దత్తత తీసుకోవడానికి ముందుకు రారు. మీ విలాసవంతమైన ఇళ్లల్లో కుక్కలను ప్రేమించండి కుక్కలు చనిపోతే కన్నీళ్లు కారుస్తున్నారు మనుషులు చనిపోతే మాత్రం కన్నీళ్లు పెట్టుకోరు...

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 16 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,తిమ్మాపుర్ తప్పేట్ల ఎంకమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 5,000 వేల రూపాయల



ఆర్థిక సహాయాన్ని, గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వీరప్ప గారి శంకర్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం సతీష్ గౌడ్, నర్సింలు,సాయికుమార్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ గౌతు లచ్చన్నకు జయంతి నివాళులు అర్పించిన బీసీ సమాజ్

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 16స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కార్మిక నేత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ వివిధ కుల సంఘ నాయకులు,పెద్దలు, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఘనంగా జయంతి నివాళులు అర్పించడం జరిగింది..ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకునేంత గౌరవం దక్కించుకున్న వ్యక్తి గౌతులచ్చన్న అని, అనేకమంది జాతీయ నాయకులతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని చాలా నెలలుగా జైలు జీవితం గడిపిన గొప్ప కార్యదీక్షపరుడు సర్దార్ గౌతు లచ్చన్న అని వారు కొనియాడారు..చిన్న రాష్ట్రాలు కావాలని, మరి చెన్నారెడ్డి తో కలిసి ప్రత్యేక తెలంగాణ కొరకు చేతులు కలిపి తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూ ఒక పుస్తకం కూడా రాసిన వ్యక్తి అని, రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని, అంటరానితనంపై పోరాడుతూ హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కొరకు కృషి సలిపిన వ్యక్తి లచ్చన్న అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు..స్వాతంత్ర ఉద్యమంలో పోరాట యోధునిగా ఎన్నో ఉద్యమాలు నడిపాడని, జమీందారీ వర్గాల వ్యతిరేక వీరునిగా ప్రజా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని అన్నారు..ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, జాండ్ర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రజక సంఘం నూతన అధ్యక్షుడు దుర్గేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లేష్, బిసి విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, గౌడ సంఘం నాయకులు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు...




## షేక్ మిన్మ్మాల్లాని పరామర్శించి మనోధైర్యం కల్పించి

# ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:16 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పంగవానికుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అల్వాల్ అడ్డరోడ్డులో నివసిస్తున్న షేక్ మిన్మ్మాల్లాని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సర్పంచ్ దశరధ, అల్వాల డీలర్ శ్రీనివాస రెడ్డి,ఓర్సు కొండలు,చామల జయంత్ రెడ్డి, కాబోయే సర్పంచ్ మెగావత్ రవి,అల్వాల తండా సీతయ్య, షేక్ ముస్తాఫ,కొడుమూరు వెంకటరెడ్డి,పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం మరియు అల్వాల అడ్డరోడ్డు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

మల్దకల్ మండల కేంద్రంలో శ్రీహర్షిత టాలెంట్ స్కూల్లో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజా గొంతుక):కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలు మల్దకల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేశాన్ని వేసి చూపరులను ఆకట్టుకున్నారు.అదేవిధంగా ఉట్టి కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనితో పాటు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత రాణి,డైరెక్టర్ రాజశేఖర్ ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు మరియు పెద్ద ఎత్తున విద్యార్థిని,



విద్యార్థులుపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# కొన్యాల వంతెనను పరిశీలించిన అధికారులు.

వంతెన వద్ద భద్రత ఏర్పాటు..తాసిల్దార్ పర్వీన్ షేక్, ఎస్ఐ శ్రీధర్ రెడ్డి,ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు16// హత్నూర మండలంకొన్యాల నుండి అల్మాయ్ పేట వెళ్ళే మార్గ మధ్య లో గల వంతెనను తహసీల్దార్ పర్వీన్ షేక్ తో కలిసి ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి శనివారంపరిశీలించారు.మంజీరా నది నీటి మట్టం పెరుగుతున్నట్లు గమనించిన అధికారులు ప్రజలు వంతెన వైపు వెళ్లకుండా ముందస్తుగా భద్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీరా నది నీటి ఉధృతి పెరగడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు , గేదెలు,గొర్రె కాపరులు, చేపల వేటకు మత్సకారులు వంతెన వద్ద రాకూడదని హెచ్చరికలు జారీచేసి భారికేడ్లు అడ్డం పెట్టడంజరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మంజీరా వంతెన పై భద్రత కోసం పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం కొన్యాల గ్రామంలో శిథిలావస్తలో ఉన్న ఇంట్లో నివసిస్తున్న శాంతమ్మ కుటుంబాన్ని గుర్తించిన తహసీల్దార్ పర్వీన్ షేక్ ప్రత్యామ్నాయం గా గ్రామ పంచాయతీ కార్యాలయ లో పునరావాసం కల్పించారు.వారి వెంట రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఇరుగు లెనినా

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన ఇరుగు కవిత పుల్లారావు ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ) కుమార్తె ఇరుగు లెనినా మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల( ముసలిమడుగు) మధిర నందు ఇంటర్మీడియట్ చదువుతూ గత సంవత్సరం నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బైపీసీ విభాగంలో కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు గాను 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాలేజీ ప్రిన్సిపల్ చేతుల మీదుగా షీల్డ్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి ర్యాంక్ సాధించిన లెనినా ను కాలేజీ లెక్చరర్లు తన




తోటి విద్యార్థినిలు( ఫ్రెండ్స్) తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



# చెన్నారావుపేటమండలప్రజలఅడుగు బీజేపీ వైపు - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పత్తి నాయక్ తండా గ్రామా 210వ బూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ రవీందర్,బానోత్ గద్దర్(కిషన్),బానోత్ తిరుపతి,బానోత్ శ్రీనివాస్ గార్లు ,%దీ=ూ% పార్టీకి చెందిన బానోత్ వినోద్,ధారావత్ గణేష్,బానోత్ వినోద్ గార్లు లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక %ొ%ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు%ొఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ గారు, కీసరి సాంబరాజు ,జిల్లా %దీజేవీ% కార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి గారు, భుక్య లచ్చ నాయక్ , సదర్ లాల్ ,కాటి హరీష్,పడిదం హరి కృష్ణ, బానోతు నరేష్, మురహరి రంజిత్ గారు సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 17 ఆగస్టు 2025

# మృత్యుకూపాలుగా భద్రాచలం, వెంకటాపురం ప్రధాన రహదారి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల భద్రాచలం నుంచి దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం ప్రధాన రహదారులు మృత్యుకూపాలుగా మారాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం మండలాలకు ప్రయాణం నరకప్రాయంగా మారిందని, ఈ ప్రధాన రహదారిపై ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదం జరుగుతుందని ఈ దుస్థితిని ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు. శనివారం ములకపాడు వైఎస్ భవన్లో యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశం లో మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశాన్ని




ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వానికి ఇసుక ర్యాంపులు నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ.. రహదారులు బాగు చేయడం మీద లేదని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు ద్వారా జిల్లా పరిషత్తులకు జమ అయ్యే జనరల్ ఫండ్ ఏమవుతుందో తెలియటం లేదని కనీసం వాటి ద్వారా వచ్చే నిధులను రోడ్ల కోసం ఖర్చు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 2015 తెలంగాణ రాష్ట్ర ఇసుక మైనింగ్ నియమాల్ని ర్యాంపు నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకుండా ఇసుక అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రభుత్వ స్పందించడం లేదు అని ఆయన విమర్శించారు. ఏజెన్సీ చట్టాలు,నదీ పరివాహక ప్రాంత చట్టాలు, భూగర్భ జల చట్టాలు ఏమాత్రం అమలు జరగట్లేదు అని ఆయన అన్నారు. ఈ రహదారుల మీద ప్రమాదాల వల్ల జరిగిన మరణాలు ప్రభుత్వం చేసిన హత్యల కింద భావించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రహదారులు బాగు చేయాలని కోరారు.సిపిఎం ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడు రోడ్లు ఎప్పుడు ఇలా లేవని, ఇప్పుడు ప్రజల గురించి ఆలోచించే వారే లేరని ఆయన అన్నారు. రహదారుల మీద ప్రభుత్వం స్పందించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరింతగా సమరశీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరస చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, ఖాదర్ బాబు,మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, ఎండి బేగ్, సరియ%శీ% ప్రసాద్, కారం బజార్, మహేంద్ర సింహ, సకినాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎలాంటి పెచిలు లేకుండా చెల్లించాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ ప్రజా గొంతుక ఆగస్టు 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా రైతాంగానికి అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రము లో సిపిఎం పార్టీ కార్యాలయంలో పోడియం వెంకటేశ్వర్లు అధ్యక్షతనలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.యూరియా కోసం రైతులు సోసైటీల బ్యాంకు ల వద్ద పడిగాపులు కాస్తున్నారని యూరియా నిబంధనలు మేరకు




రెండు యూరియా బస్తాలు అందించడం జరుగుతుందని ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గ్రామ గ్రామన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు సాగు పంటల పై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించడం లో జాప్యం జరగకుండా సకాలంలో లబ్దిదారుల అకౌంట్ లో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలు సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.గ్రామలలో మురికి కాలువలు,గుంటలో నీళ్ళు నిల్వ లేకుండా దోమలు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,మాలోతు రావూజా,గౌరి నాగేశ్వరరావు,నిమ్మల మధు,కుంజా రాంమూర్తి,సోయం కృష్ణ, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య,బుగ్గ వెంకట నర్సమ్మ, కోంద్రు రాఘవయ్య,కాంపాసాటి వెంకటేశ్వర్లు,కోర్సా వెంకటేశ్వర్లు,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఆగష్టు 16)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని గీతా మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీ భగవద్గీత మందిరం, ఇస్కాన్ అత్తాపూర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని పవిత్ర దర్శనంతో పాటు భక్తి కీర్తనలు, శ్రీకృష్ణుని ఉపదేశాలపై ప్రవచనం చేశారు.అనంతరం త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా చిన్నారులకు కృష్ణుడు గోపిక వేషధారణ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 25 మంది చిన్నారులు కృష్ణ గోపిక వేషధారణలతో అలరించారు.ఈ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతోపదేశంతో సర్వమానవాళికి దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు శ్రీకృష్ణ భగవానుడని అన్నారు.మానవ జీవనం సన్మార్గంలో సాగటానికి శ్రీకృష్ణుని జీవితం అనుసరణీయమని అన్నారు.అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ వేడుకల్లో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్, కర్నాటి సురేందర్, మొరిశెట్టి రామ్మూర్తి, ఇస్కాన్ సభ్యులు,త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట అధ్యక్షురాలు పసుమర్తి జ్యోతి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హ క్కుల సమాఖ్య ఎన్జీవో అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట జాతీయ మానవ హక్కుల సమాఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లా అవగాహన సదస్సు హన్మకొండ జిల్లా అధ్యక్షులు పద్మ మహిపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి అయిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న అవినీతిపైన విద్య, వైద్యం, పర్యావరణంతో పాటు భూ సమస్యలు, శిశు హత్యలు, మహిళా సంక్షేమం, సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న అసౌకర్యాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులు లేక పోవడం ప్రభుత్వ కార్యాలయంలో విచ్చలవిడిగా జరుగుతున్న లంచాలు, భ్రూణ హత్యలు, గుర్తింపు లేని ఆసుపత్రుల ద్వారా ఐవీ ఎఫ్ అద్దె గర్భిణి మోసాలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందకపోవడంతో పాటు అనేక విషయాల పైన ఎలాంటి ఆధారాలు లేనటువంటి బడుగు బలహీనులకు ఎలాంటి ఆధారం లేనటువంటి వారికి వచ్చిన సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు మండలాలు గ్రామాల వారీగా మా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సంస్థల ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుపుకొనుటకు కార్యాచరణ తీసుకోవడం జరిగిందని చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు అన్నారు. మా కమిటీ సభ్యులు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేస్తూ మంచి అవినీతి రహిత సమాజాన్ని ఏర్పరచడానికి ఎన్ హెచ్ ఆర్ సి కార్యకర్తలు నిరంతరం పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా




మల్లయ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు బాబు యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు, స్టేట్ మహిళా వైస్ చైర్మన్ సౌమ్యశ్రీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గనాల రాజేశ్వరరావు, వరంగల్ వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, సూర్య తులసి, సిరికొండ కవిత, తూముల సులోచన, బండి విజయ, తౌటం రవీందర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వరాహగిరి గట్టు జాతర మహెూత్సవంలో పాల్గొన్న...

## డా.వెన్న ఈశ్వరప్ప ..

గండీడ్ ఆగస్టు 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం, గోవిందపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ వరాహగిరి గట్టు చెన్నకేశవ స్వామి జాతర మహెూత్సవంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు స్థానిక బిజెపి నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో. ఓబిసి



మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు జి మల్కయ్య, బద్రీశ్వర్ , మండల గిరిజన మోర్చా అధ్యక్షులు సంతోష్ నాయక్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ , గోవిందపల్లి మాజీ ఉపసర్పంచ్ బోయ కుర్మయ్య,శక్తి కేంద్రం ఇన్చార్జ్ కె నరేందర్,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నరేందర్, శ్రీను, వంశీ, బిజెపి నాయకులు పాండు, సంగమేశ్వర్, మహేష్, ప్రవీణ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణా అష్టమి పూజలు

ప్రజా గొంతుక న్యూస్, (ఆగష్టు 16) సూర్యాపేట: శ్రీ కృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న గో సమేత శ్రీ కృష్ణ విగ్రహానికి ఆలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ మంత్రోచ్చారణ తొ స్వామి వారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. గోశాల లో ఉన్నా ఆవులకు అనంతరం గో పూజాచేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో దేవాలయం కమిటీ కోశాధికారి బచ్చు శ్రీనివాస్, సభ్యులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, మానసాని రామ్మూర్తి, నరేందర్ నాయుడు, రంగు



ముత్యంరాజు, కోటి శర్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పాకాల సరస్సు మత్తడి వద్ద పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండలంలోని పాకాల సరస్సు మత్తడి పోస్తున్న శుభ తరుణంలో కట్టమైసమ్మ తల్లి మరియు మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ రైతులకు శుభాకాంక్షలను తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ చైర్మన్, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, జడ్పీ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు , మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రభుత్వ పాఠశాల లో వాటర్ సమస్య ను తీర్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 9వ వార్డు మరియు చిన్న కొండూరు రోడ్డు లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు ఆకస్మిక గా వచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. పిల్లలకు వాటర్ సమస్య ఉండొద్దన్ని తన వంతు మరియు 1988 మరియు 1989 పూర్వ విద్యార్థులు అయిన మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ వారి మిత్రబృందంతో బోరు వేయడం జరిగినది.మరియు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి మోటార్ ఇప్పించడం జరిగినది.నిన్న రాత్రి మన ఎమ్మెల్యే బోరు మోటర్ ఆన్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసంహా గౌడ్, చింతల సాయిలు మల్లేష్,హన్ను బాయ్ స్కూల్ టీచర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వరద ఉధృతి పరిశీలన





ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 16 )ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శనివారం వనదుర్గా ప్రాజెక్ట్ ను,వరద పరిసర ప్రాంతాలను మెదక్ అదనపు కలెక్టర్ మెంచు నగేష్,ఎస్పీ శ్రీనివాస రావు,అదనపు ఎస్పీ మహేందర్ వివిధ సమయాలలో పరిశీలించారు.అధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించాలని సిబ్బందికీ ఆదేశించారు. అ ప్రాంతాన్ని సుమారు 50 మంది ఎస్డిఆర్ఎఫ్,ఔట్ పోస్ట్,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు. మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు .

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉత్సాహంగా

### మధురనగర్ సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



రంగారెడ్డి టౌన్, ఆగస్టు 18(ప్రజా గొంతుక)శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ రోజు మధురనగర్‌లోని సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పండితులు రంగచారి పంతులు, శ్రవణ్ పంతులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీకృష్ణుడి దర్శనం చేసుకున్నారు.తరువాత అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ మనందరికీ ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుంది. కృష్ణుడు ధర్మానికి ప్రతీక. ఆయన బోధనలను మన జీవితంలో ఆచరించాలి. కార్మికుల కుటుంబాలు, సమాజం శాంతి, సౌభాగ్యం, సంతోషాలతో నిండిపోవాలని ఈ సందర్భంగా మనసారా ప్రార్థిస్తున్నాను" అన్నారు.

## మెట్టు కుమార్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు ఆగస్టు 16,శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని పలు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్,అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని భక్తులతో పరస్పరం కలసి, ప్రజలందరికీ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సిఐ వినాయక వెంకట్ రెడ్డి గారు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,38వ శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల్లో విశేషంగా పాల్గొని ప్రజలకు శ్రీకృష్ణ భక్తి స్ఫూర్తిని పంచారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, బిగిలి రాజు, పృధ్వీరాజ్ , హరి యాదవ్ , బసవరాజు , పాములేటి యాదవ్ మరియు ఇతర కూడా పాల్గొన్నారు,



## జిల్లాలో సిజనలు వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి.

### వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్.తెలంగాణ ప్రభుత్వం యొక్క సూచనల ప్రకారం మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ మరియు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ జిల్లాలో గల ఆసుపత్రుల్లో ఆరోగ్య సౌకర్యాల గురించి మరియు సీజనల్ వ్యాధులు నియంత్రణ మరియు నివారణ చర్యల కార్యకలాపాల సంసిద్ధత ఏర్పాట్లను తనిఖీ చేయడానికి కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం , భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మరియు ఒక ప్రైవేట్ హాస్పిటల్, దేవి హాస్పిటల్, కామారెడ్డి సందర్శించారు .ఇట్టి ఆసుపత్రిలలో డెంగ్యూ, వైరల్ జ్వరాలవంటి అన్ని రకాల జ్వర కేసులను సీజనల్ వ్యాధుల చికిత్సలు , మరియు వైద్య సేవల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను పరిశీలించి ధృవీకరించారు. మరియు కాలానుగుణ వ్యాధుల కేసులు మరియు అందుబాటులో ఉన్న సౌకర్యాలతో సంతృప్తి వ్యక్తం చేశారు..

డి.ఎం.హెచ్.ఓ., కామారెడ్డి

## ప్రత్యేక రాష్ట్ర సాధనలో వైద్యుల ఉద్యమం వెలకట్టలేనిది



ప్రజా గొంతుక ప్రతినిధి /హైదరాబాద్ ఆగస్ట్ 16 :తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఉస్మానియా మెడికల్ కాలేజీ 2005 బ్యాచ్ కు చెందిన వైద్య విద్యార్థులు యావత్తు తెలంగాణ వైద్యులను,వైద్య విద్యార్థులను వైద్య సిబ్బంది అందరినీ కూడగట్టి 2010 సంవత్సరంలో వైద్య గర్జన ద్వారా తెలంగాణ వైద్య సమాజాన్ని చైతన్యపరిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై చేసిన పోరాటం అప్పట్లో పెను సంచలనాన్ని సృష్టించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించింది. ఆ వైద్య గర్జన ను పురస్కరించుకొని ఈరోజు ఉస్మానియా వైద్య కళాశాల ఆడిటోరియంలో డాక్టర్ దుర్గా కిరణ్ ఆధ్వర్యంలో వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొంగు రమేష్ ప్రత్యేక అతిథిగా టిపిహెచ్డీఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ హాజరయ్యి మాట్లాడుతూ 2010 సంవత్సరంలో ఉస్మానియా మెడికల్ కాలేజీలో జరిగిన వైద్య గర్జన సభ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడం జరిగింది.... ఆరోజు జరిగిన పరిస్థితులు, ఉద్విగ్న క్షణాలను నెమరు వేసుకుని నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు..... డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ వైద్య గర్జన గురించి చరిత్రలో లేకుండా చేశారని ,చరిత్రని గుర్తుకు చేసుకోవడానికి ,ఆస్ఫూర్తిని ముందుకు కొనసాగించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు..డాక్టర్ బొంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో వైద్యుల పాత్ర వెళలేనిది అని తమ విధులకు ఆటంకం కలిగించుకుండానే రాష్ట్ర సాధన పోరాటాలను ఉధృతం చేశారని రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా వైద్య కళాశాల విద్యార్థులు ,మరియు పూర్వ ఉద్యమ నాయకులు, కళాశాల సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



ప్రజాగొంతుక/ కేసముద్రం / ఆగస్టు/ 16శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పండ్లు, అటుకులు,బెల్లం కలిపిన వెన్న, పెరుగు ,మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట,జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ఒక గొప్ప అవతార పురుషుడు అని, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని అన్నారు.ఈ కార్యక్రమం లో సారగొల్ల సంగె రాజ్ కుమార్, అల్లం నాగేశ్వర్ రావు,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,నర్సింగం వెంకటేశ్వర్లు,అల్లం శ్రీకాంత్, అల్లం నిరంజన్, అల్లం చంద్రకాంత్,తోడేటి వెంకన్న, నాగనబోయిన కొమురయ్య,శ్రీనివాస్, అల్లం గణేష్, ఐరోండ్ల మధు, గణేష్, అరుణ్ కుమార్,ఒడియాల హరి ,బండి సంతోష్, తోడేటి నరేష్,వెలుగు కార్తీక్ నర్సింగం విష్ణువర్ధన్,బోడ నిఖిల్, నూకల వినయ్, హరి, కన్నెబోయిన వెంకన్న, శివకుమార్,ప్రణయ్ కుమార్ ,దూదిమెట్ల రోహిత్, నాలి లింగన్న, సిద్దు, ధనుష్, కొమ్ము రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ దొంగలను పట్టుకున్న పోలీసులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 16 (ప్రజాగొంతుక) : చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దుకాణంలో పట్టపగలే దోపిడీ దొంగలు చోరీకి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దోపిడీకి పాల్పడ్డ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ చోరీ కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. ఖజానా జ్యువెలరీ దుకాణంలో చోరీకి పాల్పడ్డ నిందితులంతా బీహార్‌కు చెందిన వారేనని తెలిపారు. గత రెండేండ్లుగా వీరు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తున్నారు. ఇక ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీల బాట పట్టారు. ఇందుకు చందానగర్ ఖజానా జ్యువెలరీ దుకాణం వద్ద 20 రోజుల పాటు రెక్కీ నిర్వహించి, చోరీకి పాల్పడ్డారు. నిందితులు ఏడుగురు కూడా బైక్‌పై వచ్చి బైక్‌లపైనే పారిపోయారని తెలిపారు.10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులను దొంగలు అపహరించారు. బంగారంగా భావించి బంగారం పూత పూసిన వెండి వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు గుర్తించామని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు.



## అటల్ బిహారీ వాజ్ పాయికి ఘనంగా నివాళులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పాయ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణువణువునా దేశభక్తి తనువంతా,ప్రజనురక్తి, మంచితనమే తన శక్తిగా జటిల సమస్యను ఓర్పుగా పరిష్కరించే యుక్తి సుపరిపాలన దురంధరుడు, అందరూ అభిమానించే నిత్య తేజో సుసంపన్నుడు అటల్ బీహార్ వాజ్పాయ్ అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన భరతమాత ముద్దుబిడ్డ వాజ్పాయ్ అని అన్నారు.ఆయన చేసిన దేశ సేవలను స్మరించుకుంటూ ఆయనకు భారతీయ జనతా పార్టీ తరపున ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల అధ్యక్షులు శీను,మండల అధ్యక్షులు మూస నర్సింలు,గండేడ్ అధ్యక్షులు విజయ రెడ్డి,దోమ మండల బొంగు మల్లేశం,పరిగి బాలకృష్ణ రెడ్డి పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 17 ఆగస్టు 2025



# ఈ నెల 21 న బెండాలపాడు గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక ఆగస్టు 16 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిఅశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో ఈనెల 21 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.బెండాలపాడు గ్రామంలో పర్యటించి పూర్తి కాబడ్డ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించనున్నారు అని ఈ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.అనంతరం ఇతర ఉన్నతాధికారులు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులకు సీఎం పర్యటనకు సంబంధించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారే చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులకు ఈ సహాయం ప్రభుత్వం నుంచి అందించబడిందని పేర్కొన్నారు.అలాగే ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొంది పోడు సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 90 శాతం రాయితీతో ప్రత్యేక రుణాలను త్వరలో మంజూరు చేయనుందని ఈ అవకాశాన్ని ఎంపిక కాబడ్డ గ్రామపంచాయతీ ల పరిధిలో ఉన్న ప్రతి పోడు రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రైతులకు సూచించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ జమ్మికుంట మండలం కోరపల్లిలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని యాదవ కుల బాంధవులు అందరూ కలిసి ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు ఉట్టిగొట్టే ప్రోగ్రాం నిర్వర్తించి గ్రామ ప్రజలను గ్రామ పెద్దల అందర్నీ ఆహ్వానితలింప చేసి అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు లోక కళ్యాణం కోసం భూమి పై అవతరించిన శ్రీమన్నారాయణ సమస్త విశ్వాన్ని తన చిన్ని నోరులో చూపించిన చిన్ని కృష్ణుడిని అన్నారు అదేవిధంగా పాండవుల పక్షాన నిలిచి దుష్ట శిక్షణ సృష్టి సంరక్షణ గావించిన ధర్మ సంస్థాప వ్రాయునడు అని కొనియాడారు భగవద్గీతతో జగత్తుకు జ్ఞానాన్ని అందించిన గొప్ప గీతకారుడు శ్రీకృష్ణ పరమాత్ముడు అని తెలిపారు శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని ఆయన ప్రబోధించిన గీత సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షుడు గిరవైన శంకర్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డు నెంబర్లు పాల్గొన్నారు



# పేదలకు అన్నగా ..! ఆరోగ్యానికి అండగా.!!

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 16ఎన్నికల ముందు వనపర్తి నియోజ క వర్గం ప్రజలకు ఇచ్చిన హామీని అక్షరాల అమలు పరుస్తున్నారు. ఎవరికి ఏలాంటి ఇబ్బందులు, ఆపదలు వచ్చిన తక్షణమే స్పందిస్తూ పరిష్కారం దిశగా ముందుకు అడుగులు వేస్తున్నాడు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సాదక బాదకాల్లో పాలుపంచు కుంటున్నారు. ఒక వైపు నియోజకవర్గాన్ని ఉమ్మడి జిల్లాలో నే అభివృద్ధి లో అగ్రభాగాన నిలబెట్టుటకు కృషి చేస్తూ మరో వైపు ప్రమాదాలు జరిగిన అనారోగ్యం పాలైనా వారికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేస్తూ పెద్దన్న గా అండగా నిలుస్తున్నాడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి . ఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలే కపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున వారి చికిత్సకు సరిపోయేంత ఎల్ ఓసీలను మంజూరు చేయించి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. జూలై నెల 30 రోజుల్లో రోజుకో ఎల్ ఓసీ చొప్పున 29 ఎల్ ఓసీ లను మంజూరు చేయించి ఔన్నత్యం చాటుకున్నారు. అదే విధంగా జులై నెలలో రూ. 68 లక్షల 80 వేల విలువ గల 239 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను సైతం మంజూరు చేసి తాలూకా ప్రజలపై మమకారాన్ని ఆయన ఎత్తిపట్టారు. రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం కు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 5లక్షలు, ప్రస్తుతం మరో రూ.3 లక్షలు మొత్తం రూ. 8 లక్షల విలువ గల ఎల్ ఓసీని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు.పార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నారంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తము అందిస్తూ వస్తున్నారు. ఒక్కో నెలలో రోజుకు ఒకటి, రెండు ఎల్ ఓసీ లను, 300 నుంచి 400 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ నిరుపేదల ఆరోగ్యాభివృద్ధికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వెంటనే అన్న స్పందిస్తూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ఔదార్యానికి చాటుకుంటున్నారు. నియోజక వర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుచున్నారు.



# పిట్టలగూడెం గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమివేడుకలు.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా నిర్వహించే వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో భగవద్గీతలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు తెలియపరచాలనే ఉద్దేశంతో జ్ఞానాన్ని ప్రసరింప చేయాలనే భావనతో కృష్ణ భక్తులు శ్రీకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆగస్టు 16వ తేదీ శనివారం నుండి 24వ తేదీ ఆదివారం వరకు ప్రతిరోజు పిట్టలగూడెంలోని రామాలయం వద్ద శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం, భగవద్గీత పఠనం, జ్ఞాన సంబంధ నాటికలు,పాటలు మరియు నాట్య ప్రదర్శన కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడతాయని కావున ఈ కార్యక్రమానికి భగవద్భక్తులు అందరూ హాజరై శ్రీకృష్ణ భగవానుడు బోధించిన భగవద్గీతలోని విషయాలను చేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ భక్తులు పగిడిమర్రి వెంకటేశం, బైరి నరసింహ,పోలె పరమేష్,కట్ట రవి, మారుపాక కాశయ్య,బొమ్ము సైదులు,రావుల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ పట్ట పొందిన ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



వనపర్తి (ప్రజా గొంతుక) ఆగస్టు 16గ్లోబల్ అక్రిడే షన్ యునైటెడ్ నేషన్..నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పాండిచ్చేరిలో డాక్టర్ రేట్ పట్ట పొందారు25 సంవత్సరాలుగా వనపర్తి జిల్లా ప్రజల సమాజ సేవకు, ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కిందని సతీష్ తెలిపారు వనపర్తి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ కౌన్సిలర్,గా సేవలు వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ గా ఉన్నప్పుడు ఇంకుడు గుంతలు తవ్వించడం హరితహారం లో ఒకేసారి మూడు వేల చెట్లు నాటడం ప్లాస్టిక్ వ్యతిరేకంగా బట్ట సంచులు ఉచితంగా ప్రజలకు పంచడం.కరోనా సమయంలో పోలీసు శాఖకు , మున్సిపల్ కార్మికులకు అన్నదానం చేయడం కార్మికులకు నిత్యావసర సరుకులు పంచడం ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ ఆస్తులు రక్షించడం ప్రజా సమస్యలపై పోరాడడం అనేక సేవ లకు గురించి డాక్టరేట్ ఇచ్చారని చెప్పారు. శనివారం పాండిచ్చేరి రాష్ట్రంలో గ్లోబల్ ఆక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు పట్టా అందజేశారుఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో రోడ్ల పైన భోజనం చేస్తున్న

# ఎస్ఐ రవికుమార్

## సమస్య వచ్చిందన్న మరుక్షణమే స్పందిస్తూ

# ప్రజలకు సేవలు అందిస్తున్న ఎస్సై



(ప్రజా గొంతుక)నర్సంపేట నుండి గంగారం మండలానికి ప్రధాన రహదారి గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు రోడ్డు అడ్డంగా తెగడంతో మండలానికి పూర్తిగా రాకపోకలు బంద్ కావడంతో ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రహదారి మరమ్మత్ పనులు చేస్తూ అక్కడే రోడ్డుపై భోజనం చేసిన దృశ్యాలు ఇది చూసిన గంగారం మండల ప్రజలు ఎస్సై చేసే సేవను అభినందించారు. ఇలాంటి ఎస్సై మాకు వచ్చినందుకు చాలా సంతోషమని వారి యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సమస్య వచ్చిందన్న మరుక్షణమే స్పందిస్తూ గంగారం మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా చూసుకోవడం చాలా సంతోషగా విషయమై గంగారం మండల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

## దేవునిపల్లి పెద్ద చెరువులో

# మృతదేహం లభ్యం

కామారెడ్డి .ప్రజాగొంతుక. ప్రతినిధి . కరుణాకర్ కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది రెండు మూడు రోజుల క్రితం అతను మరణించి ఉంటాడని పోలీసులు అంచనా వేస్తున్నారు అతని వయస్సు 25 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉందన్నారు ఎందుకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సంపాదించాలని దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు




# మద్దూరు మండలంలో బైక్ ర్యాలీ

మద్దూరు::(ప్రజా గొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:16::చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధనకోసం అఖిల పక్షాల పోరాట సమితి, బిఆర్ఎస్, బిజెపి,సిపిఎం,టిటిడిపి,టిఎంఆర్పిఎస్, ప్రజాసంఘాలు, జేఏసీ ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల సంబంధిత అన్ని గ్రామాలలో శనివారం నాడు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, గ్రామాలలోని ప్రజలు జేఏసీ నాయకులకు స్వాగతం పలికి పూర్తి మద్దతు తెలిపినారు, ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వకులాభరణం నర్సయ్య మాట్లాడుతూ, చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా తాలుకగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి ఈ ప్రాంతాన్ని అశాస్త్రీయంగా మూడు ముక్కలు చేసి, తీరని అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేర్యాల ప్రాంతం పై దృష్టి సారించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరియు చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై బైక్ ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వకులాభరణం నర్సయ్య పంతులు, వైస్ చైర్మన్ మలిపెద్ది మల్లేషం, ఉమ్మడి మద్దూరు మరియు దూల్మిట్ట మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు ఆముదాల మల్లారెడ్డి, ముస్త్యాల బాలనర్సయ్య, ఆలేటి యాదగిరి, బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు జంగిటి కమలాకర్ యాదవ్, బూరుగు సురేష్ గౌడ్, వంగ భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 16 (ప్రజాగొంతుక) : శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. కొండాపూర్ డివిజన్ పరిధిలోని కావూరి హిల్స్ లో గల శ్రీ మల్లన్న దేవాలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , కిట్టు యాదవ్, ఐలేష్ యాదవ్, మనీష్ యాదవ్, సాయి యాదవ్, అహ్మద్ ఖాన్, కాజా మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ జీవి

# తో వనపర్తి కళాకారులు

## కళాకారుల నృత్యాన్ని డాక్టర్ డప్పు స్వామి,

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 16న్యూజిలాండ్ లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ మరియు భారతీయ సంప్రదాయ కళా వేడుకల్లో పాల్గొన్న న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ జీవి ఈయన ఆగస్టు 16వ తేదీన,, డ్యూ డ్రాప్ ఈవెంట్ స్టేడియంలో జరిగిన,, జరిగిన తెలంగాణ డప్పు ప్రదర్శనను తిలకించి ప్రదర్శన అనంతరం కళాకారులతో ఫోటోలు న్యూజిలాండ్ ప్రైమ్ మినిస్టర్ క్రిస్టోఫర్ లాక్సన్ ,, డప్పు కళాకారుల నృత్యానికి తను కూడా కళాకారులతో కలిసి నృత్యం చేశాడు, ఈ డప్పు నృత్యాన్ని డాక్టర్ డప్పు స్వామి, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ ఒగ్గు కళాకారుల రవికుమార్ అశోక్ పేరిణి కళాకారులు రాజ్ కుమార్ సంతోష్ ప్రదర్శనను చూసి, సంతోషాన్ని వ్యక్తం చేశాడు మళ్లీ మిమ్మల్ని పిలిపిస్తా అని మాట ఇచ్చారు,, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన న్యూజిలాండ్ ఇండియా కాన్సులేట్ జనరల్ డాక్టర్ మదన్మోహన్ శెట్టి, సిడిఎస్ ఫౌండేషన్ చారుదాస్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, న్యూజిలాండ్ సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ రావు,, తెలంగాణ కళారూపాలను ఇక్కడ వినిపించే అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, డాక్టర్ మామిడి హరికృష్ణ సార్ కి కృతజ్ఞతలు, ఓ పల్లెలో కొట్టిన కళారూపాలకు అంతర్జాతీయ వేదిక మీద అవకాశం కల్పించిన నిర్వాహకులకు కూడా ధన్యవాదాలు